





శుక్రవారం7-11-2025 | పేజీలు: 16


# రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి

- 13.75 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి
- భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాలి
- రక్షణ పెంపుదలకు మరింత కృషి అవసరం
- పనితీరులో అలసత్వాన్ని సహించేది లేదు
- సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్

10లో



# బాధితుల ఫిర్యాదులను, సమస్యలను త్వరగా పరిష్కరించాలి

- ప్రజలలో పోలీసు పట్ల నమ్మ కం పెంచే విధంగా విధులని ర్వాహణ చేపట్టాలి
- విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలి
- రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు సక్రమంగా ఉండాలి
- గస్తీ నిర్వహిస్తూ, నేరాల ని యంత్రణ, పోగొట్టుకున్న సొత్తు రికవరీ చేపట్టాలి
- వార్షిక తనిఖీల్లో భాగంగా ఉ ట్నూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

8లో

# అవాంతరాలు ఎదురైనా సమన్వయంతో ముందుకు





**అనతి కాలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**బెల్లంపల్లి మున్సిపల్ కమీషనర్ తన్నీరు రమేష్**

**మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 6 ప్రజా జ్యోతి**

బెల్లంపల్లి మున్సిపల్ కమీషనర్ గా పదవి బాధ్యలను స్వీకరించిన మూడు నెలల కాలంలో నే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి పరుగులు పెట్టిస్తున్నారు . దాదాపు తొమ్మిది కోట్ల టి యు ఎఫ్ ఐ డి సి నిదులతో కాల్ టెక్స్ పై ఓవర్ బ్రిడ్జి నుండి బెల్లంపల్లి బజార్ కాంటవరకు రోడ్ల వెడల్పు కార్యక్రమం , పెద్దలకు చిన్నలకు, అందరికి అహల్లాదాన్ని అందిచే విధంగా రెండు కోట్లతో సుందరీ కారణంగా పార్కుల నిర్మాణాలు, రోడ్లలో ప్రమాదాలు జరుగకుండా రోడ్ల మద్యలో డివైడర్లు ఏర్పాటు ,నాలుగు కోట్ల నిధులతో పట్టణంలో పలు చోట్ల జంక్షన్ ల ఏర్పాటు తదితర పనులు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి . రోడ్డు వెడలు తదితర పనుల విషయంలో కొందమంది అడ్డంకులు సృష్టిస్తున్న , అభ్యంతరాలు వక్తం చేస్తున్నా , రాజకీయ ఒత్తిళ్లు ఎదురు అవుతున్నా కూడా అందరి సమన్వయంతో పట్టణ అభివృద్ధి , ప్రజల సౌకర్యాల కోసం బెల్లంపల్లి మున్సిపల్ కమీషనర్ తనదైన శైలితో అందరి మన్ననలు పొందుతూ ముందుకు పోతున్నారు . బెల్లంపల్లి మున్సిపల్ కమీషనర్ వచ్చిన అతి కొద్ది కాలం లో నే జరిపిస్తున్న పనుల విషయంలో ప్రజలతో పాటు మిగతా వారు ఆయనకు ధన్యవాదాలు ,అభినందనలు తెలుపుతున్నారు.

## ప్రత్యేక నృత్య ప్రదర్శన ద్వారా ప్రేక్షకుల్ని అలరించిన యువ నర్తకి అకిరా జాను



మంచిర్యాల ,5,నవంబర్ (ప్రజాజ్యోతి ): మంచిర్యాల జిల్లా కేంద్రంలో జిల్లా యువజన , క్రీడాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్న యువజన ఉత్సవాల్లో వివిధ కళా కార్యక్రమాలకు మహత్తరంగా స్పందన లభించింది. ఇందులో భాగంగా ప్రముఖ యువ నర్తకి అకిరా జాను తన ప్రత్యేక నృత్య ప్రదర్శన ద్వారా ప్రేక్షకుల్ని అలరించారు.అకిరా జాను ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అభిమానులను ఆహ్లాదపరిచింది.ఆమె క్లాసికల్ నాట్యంలో యువజన ఉత్సవాలకు కొత్త ఆకర్షణగా నిలిచిందని నిర్వాహకులు అన్నారు. కళా ప్రదర్శనలో నటన, లయ, అభినయ అంశాలను ప్రదర్శించి మంచి శబాషీలు పొందారు.ఉత్సవాల ప్రాముఖ్యత , స్పందనజిల్లా స్థాయిలో జరుగుతున్న ఈ యువజనోత్సవాల్లో జానపద నృత్యం, జానపద గీతాలు, ప్రసంగాలు వంటి పోటీలను నిర్వహించారు. జిల్లాలోని వివిధ కళాకారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు ఘన అభినందనలతో పటు బహుమతులఉ అందజేశారు.ముఖ్య కార్యకర్తల అభిప్రాయాలు' 'కళా రంగం యువతలో నూతన ఆవిష్కరణలకు బాటలు వేస్తోంది. యువతకు ఇలాంటి వేదికలు ఎంతో ప్రయోజనకరం," జిల్లా యువజన సేవల అధికారి జి.హనుమంత్ రావు ఈ సందర్భంగా అన్నారు. అకిరా జాను ప్రదర్శన యువతకి ప్రేరణగా నిలుస్తుందని ముఖ్య అతిథులుతెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు అంతడుపుల నాగరాజు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్, వివిధ శాఖ అధికారులు అన్నారు ప్రశంసించారు. ఈ విధంగా, అకిరా జాను తిరోగమించని అభినయంతో యువజనోత్సవంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

## సీసీఐ తేమ పరిమితి వల్ల వాంకిడి రైతులు నష్టపోతున్నారు



ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి : వాంకిడి మండలంలోని రైతులు సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కేంద్రాల వద్ద ధర్నా నిర్వహించారు. రైతులు చెబుతున్నట్లు, ఇటీవల వర్షాలు, వాతావరణ మార్పులు కారణంగా పత్తిలో తేమ శాతం పెరిగింది. కానీ సీసీఐ అధికారుల ప్రకారం, 12 శాతం తేమ వరకు ఉన్న పత్తినే కొనుగోలు చేస్తాము, 12 శాతం పైగా తేమ ఉన్న పత్తి మాకు వద్దు అని స్పష్టం చేశారు. రైతులు ఈ నిర్ణయంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "మేము కష్టపడి పంట పండించాము. తేమ శాతం 18%-%20 శాతం అయితే కూడా మాకు కొనుగోలు చేయడం లేదు. తిరిగి తీసుకెళ్లి ఎండబెట్టాలి. అదనపు రవాణా, కార్మిక ఖర్చులు పెరుగుతున్నాయి. పంటను వర్షాలు తాకితే నష్టం మాకు మాత్రమే," అని ఒక రైతు తెలిపారు. ఈరోజు రైతులు ధర్నా పెట్టి తమ ఆవేదన వ్యక్తం చేశారు. వాంకిడి సీసీఐ కేంద్రం వద్ద, పత్తి కొనుగోలు నిబంధనలను మారుస్తూ తాము ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర అధికారులు గమనించాలని కోరుతూ, కుర్చుని నిరసన తెలిపారు. "మేము జై కిసాన్ అని నినాదం వేస్తాం, కానీ సీసీఐ నిర్ణయాల వల్ల మా కష్టానికి విలువ రాదు. రైతులకు న్యాయం చేయాలి," అని రైతులు హోరాహోరాగా చెప్పుకున్నారు. రైతుల ప్రతినిధులు కేంద్ర అధికారుల సమక్షంలో తమ సమస్యలను వివరించి, తేమ పరిమితిని కనీసం 18%-%20 శాతం వరకు పెంచి, పత్తి కొనుగోలు ప్రక్రియలో సడలింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇది రైతుల ఆర్థిక పరిస్థితికి, పంట నష్టాన్ని నివారించడానికి అత్యంత అవసరమని వారు తెలిపారు. స్థానిక ప్రజలు, రైతు సంఘాలు కూడా రైతులను మద్దతుగా నిలబడి, ఈ నిర్ణయంపై ప్రభుత్వంగా తక్షణమే స్పందన చూపాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ధర్నా రైతుల సంక్షేమం కోసం ఆవేదనతో కూడిన జై కిసాన్ నినాదంగా ముగిసింది

## ఫారెస్ట్ శాఖ దౌర్జన్యం ఆపాలి



జన్నారం,నవంబర్6(ప్రజాజ్యోతి): అటవీ ఉత్పత్తులపై ఆదివాసీలకు, పేదలకు హక్కులు కల్పించి అటవీ శాఖ నిర్బంధం ఆపాలని, దౌర్జన్యం అక్రమ కేసులు బనాయించడం ఆపకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ హెచ్చరించారు. గురువారం జన్నారం మండల కేంద్రంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం(%బా+బా%) జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్ హాజరై మాట్లాడారు. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం అటవీ ఉత్పత్తుల సేకరణ పై స్పష్టంగా పేదలకు హక్కు కల్పించింది.ఆదివాసీలకు హక్కులు కల్పించింది, కానీ ఫారెస్ట్ శాఖ ఈ ప్రాంతంలో వెదురు ,ఇంక ఇతర అటవీ ఉత్పత్తులను ఫారెస్ట్ నుంచి ఆదివాసీలను, ఇతర పేదలని తెచ్చుకోనీయకుండా అడ్డుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా చట్టాన్ని నీరుగార్చడమే దీనిని తక్షణమే ఆపేయాలని అన్నారు, అటవీ ఉత్పత్తుల సేకరణకు అనుమతించాలని చెప్పేసి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తుందని, అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్న పేదలకు న్యాయం చేయాలని కోరారు. కనీసం చనిపోతే కట్టెలు కూడా తెచ్చుకోనీయకుండా అడ్డుకోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. ఫారెస్ట్ శాఖ అక్రమ కేసులు బనాయించడం ఆపకపోతే ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అటవీ సంరక్షణ పేరుతో ఆదివాసీలను అడవికి దూరం చేసే విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. టైగర్ కారిడార్ల పేరుతో అటవీ సంరక్షణ పేరుతో ఆదివాసుల్ని భూములు నుంచి దూరం చేయడం దుర్మార్గం అని, ఇటువంటి విధానాలను ఆపాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన ఐదవ షెడ్యూల్ హక్కులను ఈ ప్రాంతంలో అమలు చేయాలని కోరారు. పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని, పోడు సాగు చేస్తున్న వారిపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం ఆపాలని కోరారు.

## మంచిర్యాల జిల్లా లో హెల్త్ జోనల్ గురుకులాల స్పోర్ట్స్ మీట్

- పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత



మంచిర్యాల ,5,నవంబర్ (ప్రజాజ్యోతి ): మంచిర్యాల జిల్లాలో గురువారం నుంచి నిర్వహిస్తున్న జోనల్ గురుకులాల స్పోర్ట్స్ మీట్ కు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత హాజరు అయ్యారు . అలాగే మూడు రోజులపాటు గురుకులాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరం ను కూడా సందర్శించి తగు సూచనలు చేశారు . అదేవిధంగా మైనార్టీ ఫంక్షన్ హాల్ లో జరిగిన యువజన ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొని వైద్య శిబిరానని తనిఖీ చేశారు . ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రాజీవ్ నగర్ అల్లాడి శ్రీనివాస్ శ్రీనివాస్ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు . లక్షెట్టిపేటలో నిర్వహిస్తున్న వైద్య శిబిరంలో ప్రాథమికా ఆరోగ్య కేంద్రం వెంకట్రావుపేట వైద్యాధికారి డాక్టర్ సతీష్ డాక్టర్ శరత్ బాబు వైద్యులు ఆర్ బి ఎస్ కే సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు , ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆశ ఆరోగ్య కార్యకర్తలు ఆర్ఎస్ పద్మ డిపిహెచ్ఎన్ బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి ఈ వైద్య శిబిరంలో , అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు .నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన శ్రీ నాందేవ్ సిహెచ్ఓ డాక్టర్ తాజ్ బియా మరియు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఇందులో భాగంగా జోనల్ గురుకులాల స్పోర్ట్స్ మీట్ లక్షెట్ పేటిలో నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

## పదివేల ఉపన్యాసాలు ఇవ్వలేని ఒక సందేశాన్ని నాటకం అందిస్తుంది

- తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య, మంచిర్యాల జిల్లా నాయకులు
- "సత్య హరిశ్చంద్ర" నాటక కళాకారులకు ఘన సన్మానం

మంచిర్యాల ,5,నవంబర్ (ప్రజాజ్యోతి ): పదివేల ఉపన్యాసాలు ఇవ్వలేని ఒక సందేశాన్ని నాటకం అందిస్తుందని తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య, మంచిర్యాల జిల్లా సలహాదారులు గుండేటి యోగేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొండు జనార్ధన్ లు మంచిర్యాల లో అన్నారు. తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య, మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కార్తీక పౌర్ణమి సందర్భంగా స్థానిక గూడెం గుట్ట సత్యనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో స్థానిక కళాకారుల ప్రదర్శించబడిన "సత్య హరిచంద్ర నాటకం" ప్రదర్శించినట్లు వారు తెలిపారు . ఈ సందర్భంగా తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు యానాపు ఉమామహేశ్వరరావు, జిల్లా సలహాదారులు గుండేటి యోగేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొండు జనార్ధన్ ,జిల్లా అధ్యక్షులు డా. జానపాటి శరత్ బాబు, ఉపాధ్యక్షులు పొనగంటి దక్షిణామూర్తి. కళాకారుల. ప్రతిభను కొనియాడారు. "సత్య హరిశ్చంద్ర" కళాకారులకు మంచిర్యాల జిల్లా తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య ఆధ్వర్యంలో 22 మంది కళాకారులకు ఘనంగా సన్మానం చేసి అభినందించారు. తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య సత్య హరిచంద్ర నాటక ప్రదర్శన ఆహుతులను భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.



# సమస్యల పరిష్కారం కొరకు అవసరమైతే సమ్మెకైనా వెనకాడబోము

మంచిర్యాల ,6,నవంబర్ (ప్రజాజ్యోతి ): సింగరేణిలో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు అవసరమైతే సమ్మె కైనా వెనకాడబోమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా లు అన్నారు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ గనులపై ఆందోళనలను ప్రారంభించింది సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ చేస్తున్న చర్చల పట్ల యాజమాన్యం ఉదాసీన వైఖరిని అవలంబిస్తున్న కారణంగా గురువారం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయుసి ఇచ్చిన పిలుపులో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్ లపై ధర్నాలు నిర్వహించి మేనేజర్లకు వినతి పత్రాలు అందజేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ, చాలా రోజులుగా సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కారం కోసం యాజమాన్యం దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన యాజమాన్యం ఉదాసీన వైఖరి అవలంబి స్తుందని యాజమాన్యం ఇప్పటికైనా వెంటనే మెడికల్ బోర్డును పాత పద్ధతిలో నిర్వహించాలని, మెడికల్ అన్ఫిట్ అయి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న డిపెండెంట్ లకు నియామక పత్రాలను అందజేయాలని కోరామన్నారు అదేవిధంగా సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేయాలని, కార్మికులకు అలవెన్స్ లపై విధిస్తున్న ట్యాక్స్‌ను కోల్ ఇండియా మాదిరిగా యాజమాన్యమే చెల్లించాలని, మారుపేరులతో ఉద్యోగాలు చేస్తున్న వారి సమస్యలను వెంటనే పరిష్కారం చేసి, ఆ కారణంగా డిపెండెంట్ ఎంప్లాయ్మెంట్ నిరాకరించిన ఉద్యోగుల



పిల్లలను ఉద్యోగాలకు అనుమతించాలన్నారు డిస్మిస్ అయిన కార్మికులకు తిరిగి ఒక అవకాశం ఇవ్వాలని, సింగరేణి యాజమాన్యం ఇటీవల ఇచ్చిన 150 మస్టర్లు చేయాలని నిబంధన సర్కులను వెంటనే ఉపసంహరించు కోవాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షలను వెంటనే నిర్వహించాలని తదితర సమస్యలను పరిష్కారం చేయని యెడల భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని అవసరమైతే సమ్మె కైనా వెనకాడబోమని పై సమస్యల పరిష్కారం కొరకు 8వ తేదీన సింగరేణి వ్యాప్తంగా జీఎం కార్యాలయం ముట్టడిని పిలుపునివ్వడం జరిగిందని కార్మికులు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, జిఎం కమిటీ చర్చల ప్రతినిధులు బద్రి బుచ్చయ్య, అడ్డు శ్రీనివాస్, ఫిట్ కార్యదర్శులు దాడి రాజయ్య, మురళి చౌదరి, మారుపల్లి సారయ్య, ఆకుల లక్ష్మణ్, గునిగంటి నర్సింగ రావు, మోతే లచ్చన్న, నవీన్ రెడ్డి, అగ్గు శ్రీకాంత్, కుమారస్వామి, ఎద్ల సమ్మయ్య, సదానందం, తిరుపతి, నాగేశ్వరరావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించిన తర్వాత పెన్షనర్‌కు సమాచారం అందించాలి

మంచిర్యాల ,6,నవంబర్ (ప్రజాజ్యోతి ): జీవన్ ప్రమాణ్ యాప్, ఈ-సేవా, మీ-సేవా ద్వారా లేదా బ్యాంకులు లేదా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ప్రాంతీయ కార్యాలయాల ద్వారా వ్యక్తిగతంగా లైఫ్ సర్టిఫికేట్‌లను సమర్పించడంలో ఉన్న సమస్యను అధికారుల దృష్టికి తీసుకురావడానికి కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఆర్గనైజేషన్ కమిషనర్ ఝార?ండ్ రాష్ట్రంలోని ధన్ బాద్ వారికి ఈ-మెయిల్ ద్వారా లేఖ రిటైర్డ్ ఉద్యోగుల తరపున పంపినామని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ గురువారం తెలిపారు. లైఫ్ సర్టిఫికేట్ సమర్పించిన ప్పటికీ, గతంలో కొంతమంది పెన్ష నర్లు లైఫ్ సర్టిఫికేట్‌ను రికార్డులో సమర్పించకపోవడంతో పెన్షన్‌ను నిలిపివేశారన్నారు దీని దృష్ట్యా, పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికేట్‌లను అందుకున్న తర్వాత వారికి రసీదు (ఎస్ ఎం ఎస్/మెయిల్) పంపే వ్యవస్థను అమలు చేయాలని, ఈ పద్ధతిని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఇప్పటికే సిపిఆర్ ఎంఎస్ (మెడికల్ కార్డు పునరుద్ధరణ) లైఫ్ సర్టిఫికేట్ ఇచ్చిన తరువాత అప్రువల్ కోసం ఈ విధానం అనుసరిస్తోందని, మరియు ప్రయోజనకరంగా నిరూపించబ డిందన్నారు. లైఫ్ సర్టిఫికేట్ సమర్పణ కోసం ఇలాంటి వ్యవస్థను అమలు చేయడం వల్ల పెన్షనర్లకు హామీ లభించడమే కాకుండా పెన్షన్ ఆగిన సందర్భాలలో సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో కూడా సహాయపడుతుందని వేణు మాధవ్ తెలిపారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకు ఉస్మానియాలో చేస్తున్న బీసీ విద్యార్థుల దీక్ష

మంచిర్యాల ,6,నవంబర్ (ప్రజాజ్యోతి ): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ గాంధీ పార్క్ లో మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకై చేస్తున్న విద్యార్థుల దీక్షలకు మద్దతుగా సంఘీభావ దీక్షను గురువారం చేపట్టారు . ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు ఉద్యోగ విద్య స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా అగ్రవర్ణాలు అడ్డుకోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు . దేశవ్యాప్తంగా 10 శాతం కూడా లేని అగ్రవర్ణాలకు ఆగమేగాల మీద కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ డబ్ల్యు సి రిజర్వేషన్ల పేరుతో 10 శాతం రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా అమలు చేసిన బీసీ సంఘాలుగా మేము ఆందోళన బాట పట్టలేదని 56 శాతం ఉన్న బీసీలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా అగ్రవర్ణాలు హైకోర్టుకు సుప్రీంకోర్టుకు పోవడం విచారించదగ్గ విషయమన్నారు . మెజార్టీ ప్రజలుగా ఉన్నామని బీసీలు సర్పంచ్ లు గా ఎంపీటీసీగా జెడ్పిటిసీలుగా కార్పొరేటర్లుగా గెలిస్తే ఓర్వలేని కొంత మంది తమ బీసీ వ్యతిరేక విధానాలను వెంటనే విరమించుకొని 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు . లేకుంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పాటు ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికలలో కూడా బీసీలందరూ ఏకమై ఈ అగ్రవర్ణాల పార్టీలకు ఓటు ద్వారా బుద్ధి చెప్తామన్నారు. ఉస్మానియాలో బీసీ విద్యార్థులు చేస్తున్న దీక్షలకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని, మరో తెలంగాణ ఉద్యమం రూపుదిద్దకోక ముందే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలును అడ్డుకోకుండా ఉండాలన్నారు . ఈ దీక్షలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు, బీసీ సంఘాల నాయకులు గజెల్లి వెంకటయ్య, పద్మశాలి సంఘం నాయకులు వేముల అశోక్,చెలిమెల అంజన్న, అంకం సతీష్, విద్యార్థి సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు.



# ఆత్మీయ నేస్తానికి ఆపన్న హస్తం..

జన్నారం,నవంబర్6(ప్రజాజ్యోతి): జన్నారం మండలం బాదంపల్లి గ్రామానికి చెందిన గురిజాల సుమతికి తన తోటి పదవ తరగతి బాల్య మిత్రులు ఆపన్న హస్తాన్ని అందించారు. ఆమె భర్త వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. సుమతికి ఆరవ తరగతి చదువుతున్న ఒక కూతురు ఉంది. ఆపత్కాలంలో ఉన్న ఆత్మీయ నేస్తాన్ని పరామర్శించి, ఆర్థిక సాయంతో చేయూతనిచ్చారు. స్నేహితులందరూ ఏర్పరచుకున్న "వసుదైక కుటుంబం ఎస్ ఎస్ సి 2005 జెవిఎన్ఆర్ఏం జెడ్పిఎస్ఎస్ ద్వారక సేవా ట్రస్ట్" ద్వారా రూ 40 వేలు బుధవారం అందజేశారు. కుటుంబ ఆపద సమయంలో భరోసానిచ్చిన బాల్యమిత్రులను గ్రామస్తులతోపాటు పలువురు అభినందించారు

# జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ 2 నెలల వేతనాలు చెల్లించాలి

- నేషనల్ హెల్త్ స్కీమ్ ( ఏఐటీయూసీ) మంచిర్యాల జిల్లా ఉద్యోగులు
- డీఎంఅండ్ హెచ్ఓ ఆఫీస్ సినియర్ అసిస్టెంట్ కు వినతిపత్రం



మంచిర్యాల ,6,నవంబర్ (ప్రజాజ్యోతి ): మంచిర్యాల జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న 2 నెలల పెండింగ్ వేతనాలు, ఏడు నెలల పి ఆర్ సీ ఏరియర్స్ తక్షణమే చెల్లించాలని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ప్రధాన కార్యదర్శి బాపు యాదవ్ , రాజ్ కుమార్ ఉ డిమాండ్ చేశారు . ఈ మేరకు మంగళవారం డీ ఎం అండ్ హెచ్ ఆఫీస్ సినియర్ అసిస్టెంట్ శాంతి కుమారి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతీ నెల 1వ తేదీనే వేతనాలు చెల్లించి, సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎన్హెచ్ఎం ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని,మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల సెలవులు మంజూరు చేయాలని కూడా కోరారు ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు బాపు యాదవ్, రాజ్ కుమార్, కీర్తి, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ కలెక్టర్ ని సన్మానించిన ఉద్యమకారుడు



జన్నారం,నవంబర్6(ప్రజాజ్యోతి): ఇటీవల గ్రూప్-1 నియామకాల ద్వారా డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగానికి ఎంపికై మంచిర్యాల జిల్లా కేంద్రం లో విధుల్లో చేరిన జిల్లా డిప్యూటీ కలెక్టర్ (ట్రెయినీ) విలాయత్ అలీ ని జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు మేకల అక్షయ్ కుమార్ గురువారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ కలెక్టర్ ని కలిసిన వారిలో చింతగూడ గ్రామ వాసి కుంద నవీన్ పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**- అలరించిన సత్య హరిచంద్ర నాటకం -ఆకర్షించిన చిన్నారుల నృత్యం**

**దండేపల్లి నవంబర్ 6(ప్రజాజ్యోతి) :** తెలంగాణ అన్నవరంగా ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో బుధవారం కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని రాత్రి నిర్వహించినటువంటి వనమాల నాట్యకళ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. చిన్నారులు చేసినటువంటి నృత్యం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నృత్య గురువు ముత్తే వనిత మాట్లాడుతూ మా నృత్య కళా కేంద్రాన్ని ఆహ్వానించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈన ప్రదర్శనలో చిన్నారులు నిర్వహించిన నృత్యాలు భక్తులను ఆకట్టుకుంది సత్యనారాయణ స్వామి ఆలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి రాత్రి స్థానిక కళాకారులు అయినటువంటి అడ్డగడ్డ శంకరయ్య ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సత్యహరిచంద్ర నాటకం ఆకట్టుకుంది. నాటకం చూసిన భక్తులు చప్పట్లుతో మార్మోగించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య ఉపాధ్యక్షుడు యానాపు ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు డా. జానపాటి శరత్ బాబు, కళాకారుల ప్రతిభను కొనియాడారు. పదివేల ఉపన్యాసాలు ఇవ్వలేని ఒక సందేశాన్ని నాటకం అందిస్తుందని అన్నారు. 22 మంది కళాకారులను సన్మానించారు. చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన, సత్య హరిచంద్ర నాటకం చుసిన భక్తులు విశేషంగా తమ భక్తి భావాన్ని చప్పట్లతో మారుమోగించారు.

## నిందితుని అరెస్టు

**నస్పూర్ ,6,నవంబర్ (ప్రజాజ్యోతి ):** శ్రీరాంపూర్ ఏరియా లోని సి టైపు క్వార్టర్స్లో ఉంటున్న లక్ష్మీ అని మహిళ ఇంటిలోకి వై ఫై రూటర్ రిపేర్ అని చెప్పి అపరిచిత వ్యక్తి వచ్చి మహిళ మీద దాడి చేసిన సంఘటన పై నిందితుని అరెస్టు చేశారు .అదే రోజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా మంథని కి చెందిన కుడు దుల వెంకటేష్ వైఫై టెక్నిసియన్ గతములో శ్రీరాంపూర్ ఏరియా లో వైఫై రీపేర్లు చేసేవాడని, మద్యానికి బానిసైన వ్యక్తి జల్సాలకు అలవాటు పడి డబ్బుల కోసం ఇలాంటి పనులు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు శ్రీరాంపూర్ ఏరియా లోని సి టైప్ క్వర్తర్లో వైఫై రీపేర్లు అని చెప్పి వచ్చి కొద్ది సేపటికి అదే ఇంట్లో ఎవరూ లేనిది ఆసరాగా తీసుకొని అట్టి మహిళ పై డబ్బుల కోసం వైరు తో దాడి చేయగా ఆ మహిళ అరవడం తో అతను అక్కడినుంఛి పారిపోవడం జరిగిందన్నారు . నేరస్తుడు వెంకటేష్ ను గురువారం కోర్టు లో హాజరుపర్చి రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు .కావున శ్రీరాంపూర్ ప్రజలకు పోలీస్ ల హెచ్చరిక అని, ఎక్కడైనా అనుమానితులు సంచరిస్తున్నట్లు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవాలని, అనుమానితులను గుర్తిస్తే డయల్ హండ్రెడ్ నంబర్ కు సమాచారం ఇవ్వలన్నారు . అలాగే అపరిచిత వ్యక్తులను ఇంట్లోకి అనుమతించవద్దని , కేబుల్ ఇతర పనుల నిమిత్తం వొచ్చే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తెలియని వ్యక్తులకు ఇళ్ళు అద్దెకు ఇవ్వవద్దని ,సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎటువంటి అవాంచానియా సంఘటనలు జరగకుండా పోలీస్ లకు సహకరించాలన్నారు .




## ఏరియా వర్క్ షాప్ నుంచి కార్మికుల బదిలీలు రద్దు చేయాలి



**తాండూర్ నవంబర్ 06 (ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి ఏరియా వర్క్ షాప్లో పనిచేస్తున్న టెక్నీషియన్లను డిప్యూటేషన్ పై పంపడాన్ని రద్దు చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మల్రాజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం టీబీజీకేఎస్ నాయకులతో కలసి ఆయన ఏరియా వర్క్ షాప్ను సందర్శించి కార్మికులతో మాట్లాడారు. అనంతరం ఏరియా వర్క్ షాప్ డీవైజీయం జ్ఞానేశ్వర్ను కలిసి ఏరియా వర్క్ షాప్ నుంచి బదిలీ చేసిన టెక్నీషియన్ల బదిలీలు రద్దు చేయాలని కోరారు. ఏరిం వర్క్ షాప్ ను బలోపేతం చేయడం కోసం జనరల్ మేనేజర్తో మాట్లాడి టెక్నీషియన్లను పోస్టింగ్ చేయించాలని గురువారం టీబీజీకేఎస్ నాయకులతో కలసి ఆయన ఏరియా వర్క్ షాప్ను సందర్శించి కార్మికులతో మాట్లాడారు. అనంతరం ఏరియా వర్క్ షాప్ డీవైజీయం జ్ఞానేశ్వర్ను కలిసి ఏరియా వర్క్ షాప్ నుంచి బదిలీ చేసిన టెక్నీషియన్ల బదిలీలు రద్దు చేయాలని కోరారు. ఏరియా వర్క్ షాప్ ను బలోపేతం చేయడం కోసం జనరల్ మేనేజర్తో మాట్లాడి టెక్నీషియన్లను పోస్టింగ్ చేయించాలని సూచించారు. ఎలక్ట్రిషన్, ఫిట్టర్ల కొరత ఉన్నదని ఎంవీ డ్రైవర్ ను కూడా ఇంకొకరిని పోస్టింగ్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా డీవైజీఎం స్పందిస్తూ జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు శ్రీనివాసరావు తెలిపారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు సంఘంగా ఉన్న 15 సంవత్సరాల కాలంలో ఏనాడు కూడా ఏరియా వర్క్ షాప్ నుంచి కార్మికులను తీసివేయలేదని వర్క్ షాప్కు ఎలాంటి సమస్య వచ్చిన ముందుండి పోరాటం చేసి ఆపామని గుర్తు చేశారు. ప్రస్తుతమున్న గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ కార్మికులకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సెక్రటరీ ఓరం కిరణ్, వర్క్ షాపు ఫిట్ కార్యదర్శి గాజవేని శ్రీనివాస్, ఏరియా స్టోర్ పిట్ కార్యదర్శి గణపతి, కమిటీ సభ్యులు వైకుంఠం, రెడ్డి సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి యువశక్తి అవసరం ఎంతో ఉంది

**మంచిర్యాల ,6,నవంబర్ (ప్రజాజ్యోతి ):** దేశానికి యువశక్తి అవసరం ఎంతో ఉందని, దేశాభివృద్ధిలో యువజనుల పాత్ర కీలకమని, వివేకానందుని స్ఫూర్తిగా యువత అన్ని రంగాలలో ముందుండి దేశ కీర్తిని నాలుగు దేశాల చాటాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, ఐఏఎస్ అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో గురువారం అంగరంగ వైభవంగా యువ దినోత్సవాన్ని నిర్వాహించాటు . ఈ కార్యక్రమాంకి ముఖ్య అథితిగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ఐఏఎస్ హాజరై జిల్లా కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్లో జిల్లా యువజన ఉత్సవాలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా యువజన క్రీడాధికారి జి. హనుమంత్ రెడ్డి అధ్యక్షత ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ఐఏఎస్ హాజబు కాగా ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథి అంతడుపుల నాగరాజు సాంస్కృతిక సలహాదారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జానపద నృత్యం, జానపద పాటలు, కథారచన, చిత్రలేఖనం, సైన్స్ ప్రదర్శన, కవితా రచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు ఈ పోటీలో జిల్లా వ్యాప్తంగా దాదాపు 100 మంది పాల్గొన్నారు. యువ దినోత్సవం లో విజేతలుగా నృత్య విభాగం లో సోషల్ వెల్ఫేర్ హాస్టల్ గర్ల్స్ మంచిర్యాల, బృందగానం లో ప్రభుత్వ బాలుర హాస్టల్ మంచిర్యాల, ఉపన్యాస పోటీ లో జి విష్ణువర్ధన్, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల బాలుర మంచిర్యాల , కవితా రచన లో ఎండి షబాన్, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మంచిర్యాల, . కథా రచన లో ఆర్ గోపి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంచిర్యాల చిత్రలేఖనం పోటీలో బి మణికుమార్, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల బాయ్స్ మంచిర్యాల , శాస్త్రీయ విభాగం లో వి. విశ్వసూర్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యం పల్లి లు నిలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డిఆర్డిఓ కిషన్, ఎస్సీ కార్పొరేషన్ డిడి చేతరాజుల దుర్గాప్రసాద్, వయోజన విద్యాశాఖ ఏ పురుషోత్తం నాయక్ , జిల్లా సైన్స్ అధికారి ఈ రాజగోపాల్, క్వాలిటీ కోఆర్డినేటర్ సత్య నారాయణమూర్తి, జాతీయ పురస్కార గ్రహీత టీ సత్యం, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మీరటి రాజేశ్వరి, కళాకారులు, న్యాయనిర్ణేతలు హాజరై విజేతలను ప్రకటించారు. కాగా నేడు జరిగిన ఈ యువ దినోత్సవం పోతెల్లో ప్రథమ స్థానంలో గెలుపొందిన విజేతలు రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తారని జిల్లా యువజన క్రీడాధికారి జి. హనుమంత్ రెడ్డి తెలిపారు .



## విద్యార్ధునులు, ఉపాధ్యాయులకు సైబర్ క్రైమ్ గురించి అవగాహణ

**నస్పూర్ ,6,నవంబర్ (ప్రజాజ్యోతి ):** నస్పూర్ లోని మార్టిన్ గ్రామర్ హైస్కూల్లో కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఆదేశాల మేరకు గురువారం సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఎచ్ఓ ఉపేందర్ రావు ,ఎస్ఐపి పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బంది తో మార్టిన్ గ్రామర్ హైస్కూల్ విద్యార్ధిని , విద్యార్ధునులు, ఉపాధ్యాయులతో కలిసి సైబర్ క్రైమ్ గురించి అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్ధిని ,విద్యార్ధులతో, ఉపాధ్యాయులతో కలసి సైబర్ క్రైమ్ వలలో పడకుండా నివారనతో పాటు సైబర్ క్రైమ్ బరిన పడిన కానీ, మీకు తెలిసిన వక్తులు కానీ వెంటనే తెలిస్తే 1930 లేదా 1905 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని ఎస్ఎచ్ఓ ఉపేందర్ రావు తెలిపినారు.



# బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ తప్పనిసరి : జేఏసీ



**ఆసిఫాబాద్ నవంబర్ 09 ప్రజా జ్యోతి:** జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు విద్యా, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయాలని బీసీ జేఏసీ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చైర్మన్ రమేష్ రూపనార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం వద్ద గురువారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మౌన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జనాభాలో 10 శాతం మాత్రమే ఉన్న అగ్రవర్ణాలు రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకొని అన్ని రంగాల్లో ఆధిపత్యం కొనసాగిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలు మాత్రం అగ్రవర్ణ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలుగానే, ఓట్లు వేసే యంత్రాలుగానే మిగిలి పోయారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, లేదంటే ఉద్యమాన్ని పల్లె పల్లెకు విస్తరించి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వచ్చిన తర్వాత "రిజర్వేషన్లు లేని వర్గం" అంటూ ఏదీ లేదని పేర్కొన్నారు. దగాపడ్డ బీసీలు ఐక్యంగా దండు కట్టే సమయం ఆసన్నమైందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ తీరులోనే బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని రమేష్ రూపనార్ ప్రకటించారు. డిసెంబర్ తొలి వారంలో చలో ఢిల్లీ-పార్లమెంట్ ముట్టడి చేపడతామని, జనవరి నాలుగో వారంలో హైదరాబాదులో లక్ష మందితో "వేల వృత్తులు-కోట్ల గొంతులు" అనే నినాదంతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రేగుంట కేశవ్ మద్దతు తెలిపారు. మౌన దీక్షలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్ కుమార్, ఉపాధ్యక్షులు పురుషోత్తం బాలేష్, గాజుల జక్కన్న, కాంద్రే విశాల్, పొన్న రమేష్, మాచర్ల శ్రీనివాస్, మిరాజ్ భాయ్, రవీందర్ అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎగ్జిక్యూటివ్ సభ్యులు పొన్నాల నారాయణ, నాగోష్య శంకర్, వైరాగడె మారుతి పటేల్, లోబడే లవ్ కుమార్, మామిడి కిరణ్, సెండె నాందేవ్, సిరికొండ సాయి కృష్ణ, డాక్టర్ రవి కాంత్, వనం మధుకర్, చేపడె సురేష్, రాపర్తి నవీన్, అంజితో పాటు వివిధ కులాల సంఘ నాయకులు హాజరయ్యారు

# గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించండి

**జిల్లా విద్యుత్ శాఖను జాతీయ మానవ హక్కుల కమిటీ విజ్ఞప్తి**



**ఆసిఫాబాద్, నవంబర్ 6 ప్రజా జ్యోతి:** కెరమేరి మండలంలోని పరందోలి, ముఖదంగూడ గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని జిల్లా విద్యుత్ శాఖను జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో అభివృద్ధి నిలిచిపోయిందని, త్రీఫేస్ విద్యుత్ లేక వ్యవసాయం పూర్తిగా వర్షాధారంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పంట పొలాల్లో మోటార్లు నడపలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. విద్యుత్ స్తంభాలపై తీగలు వేలాడుతూ ఉండటంతో గాలి దుమారాల సమయంలో అవి ఒకదానికొకటి తగిలి విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతోందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లభించలేదని వాపోయారు. ఈ నేపథ్యంలో, స్థానిక మండల మరియు జిల్లా విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని గ్రామాల్లోని విద్యుత్ తీగలను సరిచేసి, త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరారు. జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్, సభ్యులు శశాంక్, సాయి కుమార్ తెలిపారు.

# పోలీసుల అధ్వర్యంలో సైబర్ నేరాల పై అవగాహన..



**మందమర్రి, నవంబర్ 06(ప్రజాజ్యోతి):** మందమర్రి డిజిటల్ ప్రపంచంలో విద్యార్థులు సురక్షితంగా ఉండేలా అప్రమత్తత పెంచే లక్ష్యంతో పట్టణ ఎస్.ఐ. రాజశేఖర్ నేతృత్వంలో గురువారం సైబర్ జాగరూకత దివాస్ కార్యక్రమం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, పట్టణ సీఐ శశిధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏ.సీ.పీ రవి కుమార్ మాట్లాడుతు ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులు, యువతరం ఇంటర్నెట్ వాడకంలో అత్యంత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. సైబర్ నేరగాళ్లు అమాయకులను ఎలా టార్గెట్ చేస్తున్నారో ప్రొజక్టర్ ద్వారా వివరించారు. పార్ట్ టైమ్ జాబ్ స్కామ్, సులభంగా డబ్బు సంపాదించడం పై ఆశ చూపడం, మొదట చిన్న మొత్తాలను చెల్లించాలని కోరడం, చివరకు పెద్ద మొత్తంలో మోసం చేయడం. డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ అంటే అపరిచితులు ప్రభుత్వ అధికారులుగా లేదా పోలీసులం అని ఫోన్ చేసి, లీగల్ చిక్కులు లేదా అరెస్ట్ పేరుతో బెదిరించి డబ్బులు డిమాండ్ చేయడం. పెట్టుబడి మోసాలు అనతికాలంలోనే అధిక రాబడి ఇస్తామని నమ్మించి, నకిలీ క్రిప్టో లేదా షేర్ మార్కెట్ పథకాలలో పెట్టుబడులు పెట్టించడం. కస్టమర్ కేర్ సంబంధిత మోసాలు ఆన్ లైన్ లో తప్పుడు కస్టమర్ కేర్ నంబర్ ను వెతికి, మోసగాళ్లకు ఓ.టి.పి.లు లేదా వ్యక్తిగత సమాచారాన్ని ఇచ్చి నష్టపోయిన ఘటనలను వివరించారు. విద్యార్థులు అవగాహన పొందిన విషయాలను తమతమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులతో పంచుకోవాలని తద్వారా ఇతరులకు అవగాహన కలుగుతుందని అన్నారు. ఇటీవల కాలంలో ఎక్కువగా జరుగుతున్న సైబర్ నేరాల గురించి అపరిచితుల నుండి ఫోన్స్ కు వచ్చే లింకులు, కాల్స్, సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత మరియు ఆర్థిక సమాచారాన్ని ఎట్టిపరిస్థితుల్లో చెప్పవద్దు అని సీఐ శశిధర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ సారా తస్లీమ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# ప్రభుత్వ దృష్టికి సింగరేణి కార్మికుల సమస్యలు

**జెట్టి శంకర్రావు, కేంద్ర ఉపాధ్యక్షులు, ఐఎన్టీయూసీ**

**మంచిర్యాల ,6,నవంబర్ (ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ దృష్టికి సింగరేణి కార్మికుల సమస్యలను తీసుకేలుతున్నామని, సింగరేణి యాజమాన్యం ఇప్పటికీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా, సంస్కరణల పేరుతో కొత్త సమస్యలను సృష్టిస్తోందని దీని వల్ల సింగరేణి కార్మికులు, ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారని ఐఎన్టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు, నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం వారు మాట్లాడుతూ, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్, ఆదేశాల కార్యాచరణ ప్రకారం ఈ నెల 7, 8, 9 తేదీలలో యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లదానికి ప్రత్యేక కార్యాచరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా పరిష్కరించవలసిన సమస్యలను వివరించారు .వెంటనే కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహించాలని, డిపెండెంట్స్‌కు కారుణ్య నియామక ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని,లి 150 మస్టర్ల కొత్త నిబంధనను రద్దు చేయాలని, కొత్త బదిలీ ఉత్తర్వులు వెంటనే నిలిపివేయాలని, పెండింగ్ లో ఉన్న అనేక సమస్యలను తక్షణం పరిష్కరించాలని, సొంత ఇంటి పథకం అమలు చేసి రూ.25 లక్షల వడ్డీ లేని రుణం అందించాలని, మారుపేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు .ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు జనరల్ సెక్రటరీ, చాట్ల అశోక్ ,సిహెచ్. భీమ్ రావు, కలవేణి శ్యామ్, గరిగ స్వామి, తిరుపతి రాజు, పేరం రమేష్, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయెల్, శీలం చిన్నయ్య, ల్యాగల శ్రీనివాస్, పి. మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, మనోజ్, గోపాల్ రెడ్డి, జీవన్ రావు, వెంకటేశ్వర్లు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల 7న వందేమాతర గేయం సామూహిక గీతాలాపన

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య**



**మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 6, ప్రజా జ్యోతి:** వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గేయ రచన చేసి 150 సంవత్సరాలు పూర్తయిందని, ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ/ స్థానిక సంస్థల/ ఎయిడెడ్/ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమ సంబంధిత ఫోటోలు, వివరాలతో అదే రోజు సాయంత్రం ప్రభుత్వానికి సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యం



మంచిర్యాల ,6,నవంబర్ (ప్రజాజ్యోతి ): బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు .మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి, చెన్నూర్, మంచిర్యాల అసెంబ్లీ లలో మూడు విడతలుగా 18 మండలాల్లో ఈ నెల 8 నుంచి తెలంగాణ రాజ్యాధికార పార్టీని బలోపేతం చేసేందుకు అన్ని మండలాల కమిటీలు, పార్టీ విస్తరణ కొరకు పర్యటించనున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఉమ్మడి జిల్లా ఇంచార్జి ప్రవీణ్ రాజ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార మార్గాలపై, బహుజనుల రాజ్య స్థాపన కొరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు, బీసీ సంఘాల నాయకులు, మేధావులు, పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మెదటి విడతగా బెల్లంపల్లి నియోజకవర్గం, రెండవ విడతలో చెన్నూర్, మూడవ విడతలో మంచిర్యాల నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం చేయనున్నట్లు , ప్రజా సమస్యల పరిష్కారం, భవిష్యత్ కార్యాచరణతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మహేష్ వర్మ అధ్యక్షతన ముందుకు సాగుతుందని, ప్రతిఒక్కరు కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# ఆశాలకు 26 వేలు ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించి చెల్లించాలి



మంచిర్యాల, 6, నవంబర్ ( ప్రజా జ్యోతి ): ఎన్నికల ముందు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని,ఆశాలకు 26 వేలు ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించి చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మంచిర్యాల జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు.ఆశా యూనియన్ ( సీఐటీయు ) 3 వ జిల్లా మహాసభలు జయప్రదం అయిన సందర్భంగా అయిన సందర్భంగా నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రంజిత్ కుమార్ మాట్లాడారు. ఆశా వర్కర్స్ యూనియన్ ( సీఐటీయు ) 3వ జిల్లా మహాసభలు గురువారం మంచిర్యాల పట్టణంలో జిల్లా అధ్యక్షురాలు ఎస్ సమ్మక్క అధ్యక్షతన జరిగింది. ముందుగా ఇటీవల కాలంలో చనిపోయిన ఆశా వర్కర్లకు, ప్రజాసంఘాల నాయకులకు సంతాపం ప్రకటించారు. అనంతరం ఎస్. శోభ ఆశ వర్కర్ జిల్లా కార్యదర్శి ఈ మూడేళ్ల కాలంలో జరిగిన పోరాటాలను కార్యదర్శి నివేదికను చదివారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శిలిహాజరై మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం,ఉద్యోగ భద్రత కల్పించకుండా శ్రమ దోపిడి గురిచేస్తుంది.కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. 20 ఏళ్లు దాటిన కూడా ఉద్యోగ భద్రత పెన్షన్, పెన్షన్ ఇతర సౌకర్యాలు ప్రభుత్వాలు కల్పించడం లేదని, ఇతర సేవలు అన్ని ఆశా వర్కర్లతో చేయించుకుంటున్న ప్రభుత్వాలు.గుర్తింపు మాత్రం ఇవ్వడం లేదన్నారు. పెండింగ్లో ఉన్న పిఆర్సి డబ్బులను వెంటనే చెల్లించాలన్నారు.ఏఎన్సీ టార్గెట్ల పేరుతో ఆశ వర్కర్లను బెదిరించడం సరైనది కాదని, పెండింగ్లో ఉన్నటువంటి అన్ని రకాల డబ్బులు వెంటనే చెల్లించాలని, ప్రతి పీహెచ్సీలో ఆశా వర్కర్లకు కనిస సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రతి ఆశ వర్కర్ కు ప్రభుత్వం ఇచ్చేటువంటి సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఈ మహాసభలో జి.ప్రకాష్ పట్టణ పౌర వేదిక కన్వీనర్ , దేవదాస్ సిఐటియూ జిల్లా నాయకులు, గుమాసా అశోక్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు, జిల్లాలోని ఆశాలు పాల్గొన్నారు. అనంతరం 25 మందితో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మద్యానికి అలవాటు పడి మానసిక స్పృహ కోల్పోయి ప్రవర్తిస్తూ గత మూడు రోజుల క్రితం ఇంటి నుండి బయలు దేరి



సిర్పూర్ (టి) నవంబర్ 6, ప్రజా జ్యోతి న్యూస్: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని చుంచుపల్లి గ్రామం సమీప చెరు వులో సూరజ్ ఘురామి (33) శవం తండ్రి గౌర్ ఘురామి ఇచ్చిన ఫిర్యా దు మేరకు సిర్పూర్ (టి) ఎస్.ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం ఇస్గాం గ్రామానికి చెందిన సూరజ్ ఘురామి తండ్రి గౌర్ ఘురామి గత కొన్ని సంవత్సరాల నుండి మద్యా నికి బానిసై అతిగా మద్యం సేవి స్తూ మానసిక స్పృహ లేకుండా ప్రవర్తించేవాడని, ఇతను గత మూడు రోజుల క్రితం ఉదయం ఇంటి నుండి బయలుదేరి కనిపిం చకుండా ఈరోజు చుంచుపల్లి గ్రామ శివారులోని చెరువులోని నీళ్ల పై తేలుతూ శవంగా కనిపిం చాడని మరణించిన సూరజ్ ఘురామి తండ్రి గౌర్ ఘురామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని ఎస్సై సురేష్ తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని ఎస్ఐ సురేష్ అన్నారు.

# గజానికో గుంత కన్నెపెల్లి రోడ్లను పట్టించుకునే నాదులే లేరు



మంచిర్యాల ,6,నవంబర్ (ప్రజాజ్యోతి ):మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి అసెంబ్లీ లోని కన్నెపెల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారి గజానికో గుంతగా మారిందని, ఎన్నికల వేళ తొడగొట్టుడే కానీ హామీలు అమలులో అధికారం లోకి వచ్చాక కనీసం పట్టించు కునే నాదులే లేరని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి అన్నారు. ఆటో యూనియన్ నాయకులు కట్టా రామ్ కుమార్ బృందం ఆధ్వర్యంలో కన్నెపెల్లి ప్రధాన రహదారి ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించి, రోడ్డు మరమ్మతులు చేయాలని ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి కి, ఎస్.ఐ భాస్కర్ రావు లకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ , రెబ్బన నుంచి కన్నెపెల్లి, కన్నెపెల్లి నుంచి బెల్లంపల్లి ప్రధాన రహదారి వెంబడి పిచ్చి మొక్కలు పెరిగి వాహనాలు దగ్గరకు వచ్చే వరకు ఏర్పడదం లేదని ప్రమాదం జరిగే ఆవశ్యకత ఉందని, రోడ్డు గుంతలుగా మారి వాహనాల రాక పోకలకు ఇబ్బందులు అవుతున్నాయని, అత్యవసర సమయంలో 108 కూడా సమయానికి చేరడం లేదన్నారు . మండల పరిస్థితే ఇలా ఉంటే గ్రామాల పరిస్థితి శోచనీయమని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే అందుబాటులో ఉండక, సర్పంచులు లేక సమస్యలను పట్టించుకునే నాదులే లేరని ఆరోపించారు, ఎమ్మెల్యే, ఎంపీ, ఉన్నత అధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో టీఆర్పీ నాయకులు దాగయ్య, గొర్లపల్లి శ్రీనివాస్, చంద్ర శేఖర్,ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు %-% డి.సి.పి.ఓ బూర్ల మహేష్......

ఠతలమానేపల్లి:నవంబర్ 06.(ప్రజాజ్యోతి):ప్రతినిధి: కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా అసిఫాబాద్ మండలం పరిషనంభాల గ్రామంలో ప్రత్యేక చైల్డ్ మ్యారేజ్ నిర్మూలన" కార్యక్రమం లో భాగంగా గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీ సమావేశం మరియు అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా బాలల సంరక్షణ అధికారి,బూర్ల మహేష్ హాజరై బాల్య వివాహాల వల్ల ఎదురయ్యే ఇబ్బందులు గురించి డీసిపిఓ మాట్లాడుతూ %-% బాల్య వివాహ ం చిన్నారుల భవిష్యత్తును దెబ్బతీసే తీవ్రమైన సామాజిక సమస్య అని, దీని వల్ల బాలికలలో ఆరోగ్య సమస్యలు, విద్య మధ్యలో ఆగిపోవడం, మానసిక ఒత్తిడులు వంటి సమస్యలు ఎదురవుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం పిల్లల సంరక్షణకు కట్టుబడి ఉందని, చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ యాక్ట్ 2006 ప్రకారం బాల్య వివాహం చేస్తే రెండు సంవత్సరాల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని వివరించారు. వివాహం జరిపే తల్లిదండ్రులు, పంచాయతీ పెద్దలు, బంధువులు, మత పెద్దలు, ఆ వివాహానికి సహకరించే వారిపై కూడా క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని స్పష్టం చేశారు. ఈ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశ్యం శిక్షించడం కాకుండా అవగాహన కల్పించి భవిష్యత్తులో ఇలాంటివి ఘటనలు జరగకుండా చూడడం అని తెలిపారు. ప్రభుత్వం బాలికల విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తోందని, ప్రతి తల్లిదండ్రి తమ కుమార్తెలను చదివించి ఉన్నత విద్యావంతులుగా, ఆత్మవిశ్వాసం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాలని, 19 లేదా 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలని, గ్రామాల్లో డ్రాపౌట్ రేటు పూర్తిగా తగ్గించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థాయిలోని కమిటీలు కలిసి పనిచేయాలని, తల్లిదండ్రులు తమ పిల్లలతో ప్రేమగా మాట్లాడి, వారి రోజువారీ పాఠశాల పరిస్థితులను తెలుసుకోవాలని, వారిని అర్థం చేసుకొని సానుకూల దిశగా ప్రోత్సహించాలని, బాలలపై హింస, వేధింపులు, లైంగిక దాడులు వంటి వాటిని అరికట్టడానికి ప్రత్యేక దృష్టి సారించాలని, సమాజంలో పిల్లల పట్ల బాధ్యతతో వ్యవహరించాలని, పరిషనంబాల గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా మార్చడం లక్ష్యంగా ప్రతి గ్రామస్థుడు సహకరించాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహం జరిగితే వెంటనే 112 లేదా 1098 టోల్ఫ్రీ నంబర్లకు కాల్ చేయాలని, డిసిపియు బృందం 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి. శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ వెంకటేష్, ఎంపీఓ మౌనిక, హెడ్మాస్టర్ వసంతరావు, సీడీఎస్ సూపర్వైజర్ లైలా, జెండర్ స్పెషలిస్ట్ రాణి, కౌన్సిలర్ చంద్రశేఖర్, శూర్ ఎన్జీవో ప్రతినిధులు దేవాజి, కేస్ వర్కర్ సుకన్య, ఉపాధ్యాయులు విట్టల్, మల్లేష్, ఆత్మారావు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అట్టహాసంగా 11వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**క్రీడల ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం**

**నిర్మల్, నవంబర్ 06, (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని లెఫ్ట్ పోచంపాడు గ్రామంలోని తెలంగాణ బాలికల సాంఘిక సంక్షేమ విద్యాసంస్థలో 11వ రాష్ట్ర జోనల్ లెవెల్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ 2025- 26 క్రీడా పోటీల కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని అన్నారు.జోన్ పరిధిలో నాలుగు జిల్లాలకు చెందిన 1190 మంది విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో పాల్గొనబోతున్నారని తెలిపారు. క్రీడా స్ఫూర్తిని నిలబెడుతూ, ఆటల పోటీల్లో పాల్గొనాలని సూచించారు. జీవితంలో గెలుపోటములు సహజమని, ఓడినవారు నిరాశ చెందకుండా గెలుపు కోసం మళ్లీ ప్రయత్నిస్తూ, గెలుపొందిన వారు మరింత మంచి ఫలితాలు సాధించేలా పట్టుదలతో కృషి చేయాలన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని వివరించారు. బాలికలు, బాలురితో సమానంగా విద్యార్థి దశ నుంచే క్రీడలను జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని అన్నారు. క్రీడల వల్ల శారీరక మానసిక ప్రశాంతత కలుగుతుందని చెప్పారు. ప్రస్తుత సమాజంలో బాలికలు అన్ని రంగాలలో పైచేయి సాధిస్తున్నారని తెలిపారు. ఇటీవలి మహిళా క్రికెట్ ప్రపంచ కప్ విజేతగా భారత దేశ మహిళా జట్టు నిలవడం



ఉదహరిస్తూ, బాలికలు క్రీడలను కెరీర్ గా ఎంచుకోవాలని సూచించారు. క్రీడల అభివృద్ధికి పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని, ఈ అవకాశాలను చక్కగా వినియోగించుకుంటూ క్రీడల్లో పాలుపంచుకోవాలని తెలిపారు. క్రీడల్లో భాగస్వామ్యం అవ్వడం ద్వారా పొందిన ధ్రువీకరణ పత్రాల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సులువు అవుతుందని చెప్పారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో చదువును ఆపవద్దని, ఉన్నత చదువులు చదివిన వారికి ఎన్నో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ విషయాలు విద్యార్థులకు తెలియజేసేలా పాఠశాలల్లో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీలలో పాల్గొనబోయే విద్యార్థులకు, కార్యక్రమ నిర్వాహకులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాధితుల ఫిర్యాదులను, సమస్యలను త్వరగా పరిష్కరించాలి

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 6, (ప్రజా జ్యోతి):** బాధితుల ఫిర్యాదులు, సమ స్యలను త్వరగా పరిష్కరించా లని జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఆదేశించారు. వార్షిక తని ఖీల్లో భాగంగా గురువారం ఆది లాబాద్ జిల్లాలోని ఉట్నూర్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పరి శీలించారు. మొదటగా జిల్లా ఎ స్పీకి, ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్,ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్, ఎస్సై కె ప్రవీ ణ్ కుమార్ పూల మొక్క అంద జేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి పరిశుభ్రతను కలిగి ఉండాలని పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యా దుదారుల పట్ల బాధ్యతగా వ్య వహరించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా త్వరితగ తిన సిబ్బందిని కేటాయించి పో లీసుల గౌరవం పెంచేలా విధు ల నిర్వహణ చేపట్టాలని సూ చించారు. సిబ్బంది చే ప్రత్యేకం గా డ్రిల్ నిర్వహించి ప్రతి శని వారం పర్యటన నిర్వహించాల ని, శారీరక దృఢత్వం శారీరక వ్యాయామం ఆరోగ్యానికి కీలక మని తెలియజేశారు. పోలీస్ స్టేషన్ సిబ్బందికి మాబ్ ఆపరే షన్ డ్రిల్ ను నిర్వహించి అత్య వసర పరిస్థితులలో శాంతి భ ద్రత సమస్యలు తలెత్తిన పరిస్థి తులలో వ్యవహరించ వలసిన తీరును పరిశీలించారు. తదుప రి పోలీస్ స్టేషన్ సిబ్బంది యొ క్క కిట్ ఆర్టికల్స్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కి కేటాయించిన పోలీ సు సామాగ్రిని వస్తువులను వా టి నిర్వహణనుపరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో దీర్ఘకాలికం గా ఉన్న వాహనాల స్థితిగతు లు, వాటి కేసుల వివరాలు తెలుసుకుని పరిశీలించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ ఆ వరణలో జిల్లా ఎస్పీ మొక్కను నాటి, పోలీస్ స్టేషన్ అంతటా పచ్చదనాన్ని పెంపొందించాల ని సూచించారు. తదుపరి రిసె ప్షన్ సెంటర్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ బాధితుల ఫిర్యాదు ల పై దర్యాప్తు పూర్తి చేసి సరైన సమయంలో న్యాయం చేపట్టా లని తెలిపారు. పిటిషన్ ఎంక్వ యిరీ సంబంధిత విపిఓ ద్వారా నిర్వహించాలని, విలేజ్ పోలీ స్ ఆఫీసర్ విధానాన్ని సక్రమం గా అమలు చేస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవా లని ఎలాంటి అసాంఘిక కార్య కలాపాల సమాచారమైన క్షణా ల వ్యవధిలో పోలీసులకు స మాచారం అందించేలా నిఘా వ్యవస్థను అభివృద్ధి చేసుకో వాలని



సూచించారు. కేసుల దర్యాప్తు, కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు, సమ న్సు, వారెంట్లు, పెండింగ్ లో ఉన్న వాటిని సరైన సమయం లో పూర్తి చేయాలని తెలిపా రు. స్టేషన్ రికార్డుల నిర్వహణ, దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉ న్న కేసుల దర్యాప్తు చేసి బాధి తులకు న్యాయం చేసేలా కృషి చేయాలన్నారు. కోర్టులో శిక్షలు పడినప్పుడు బాధితులకు పో లీసు తరపున న్యాయం లభి స్తుందనే విషయాన్ని గుర్తు చే శారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి సమయాలలో గస్తీ నిర్వ హిస్తూ ఆర్థిక నేరాలను అరికట్టే విధంగా విధుల నిర్వహణ చేప ట్టాలన్నారు, రాత్రి సమయాల లో ఫింగర్ ప్రింట్ యంత్రం ద్వా రా తనిఖీ నిర్వహిస్తూఅనుమా నస్పద వ్యక్తుల వేలి ముద్రల ను సేకరించాలని సూచించా రు. ఆర్థిక నేరాలు జరిగిన కేసు లలో దర్యాప్తు పూర్తి దొంగలను పట్టుకొని, కేసుల నందు రికవ రీ చేసి బాధితులకు సరైన న్యా యం చేపట్టాలని సూచించా రు. అసాంఘిక కార్యకలాపా లు గంజాయి గుడుంబా గాం బ్లింగ్ లాంటివి నిర్వహించ కుం డా విపిఒ విధానం ద్వారా అరి కట్టాలని సూచించారు. మం డల పరిధిలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముం దస్తు సమాచారాన్ని తెలుసు కుంటూ వి పి ఓ లు ప్రజా రక్ష ణ లో తమ వంతు పాత్ర పో షించాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఉట్నూర్ సిఐ మడావి ప్రసాద్, ఉట్నూర్ ఎస్సై కె ప్రవీణ్ కు మార్, సిబ్బంది పాల్గొన్నారు.




# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల ప్రచారం

**ఖానాపూర్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విటల్ హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తరఫున గురువారం ప్రచారంలో పాల్గొన్నారు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు విధుల్లో పర్యటించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అభ్యర్థి అనిల్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని కోరినట్లు ఎమ్మెల్యే బొజ్జోపటేల్ “ప్రజా జ్యోతితో” చరవాణిలో తెలిపారు

# అర్చరి విలు విద్యలో ఖానాపూర్ విద్యార్థి అందే నితిన్ కు పథకం

**ఖానాపూర్ నవంబర్ 6 (జ్యోతిప్రజా ):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యానభ్యసిస్తున్న ఇంటర్ విద్యార్థి అందె నితిన్ కు ఆర్చరీ విలువిద్యలో కౌ%శీ%స్య పథకం లభించింది ఇటీవల మహబూబాబాద్ లో జరిగిన అండర్ 19 పోటీల్లో పథకం లభించిందని కోచ్ అంబేద్కర్ కుమార్ తెలిపారు డిసెంబర్ నెలలో మణిపూర్ లోని శిల్లంగ్ లో జరగనున్న జాతీయస్థాయి విలు విద్యా పోటీల్లో



పాల్గొంటున్నారన్నారు ఈ మెరకు జిల్లా విలువిద్య సంఘం కార్యదర్శి భూక్య రమేష్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి రవీందర్ గౌడ్ విద్యార్థిని అభినందించారు

# కాంగ్రెస్, బిఆర్ ఎస్ పాలకులు జూబ్లీహిల్స్ అభివృద్ధిని పట్టిం చు కోలేదు

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 6 (ప్రజా జ్యోతి):** పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, రెండేళ్లుగా పాలిస్తు న్న కాంగ్రెస్ ప్రభుత్వం జూబ్లీ హిల్స్ నియోజకవర్గం అభివృ ద్ధి పై దృష్టి సారించ లేదని ఆది లాబాద్ ఎమ్మెల్యే



పాయల్ శంకర్ అన్నారు.జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం షేక్ పేట్ లో నిర్వ హించిన గౌడ సంఘం సమ్మేళ నంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే పాయల్ శం కర్ మాట్లాడుతూ గౌడ కుల స్తుల గొప్పదనం గురించి ఎంత మాట్లాడినా తక్కువేనని అ న్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పా ర్టీలో గౌడ కులస్తుల పాత్ర ఏం టో కులస్తులు ఆలోచించాలని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శాసించే శక్తి గౌడ కు లస్తులకు ఉండేదని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత గౌ డ కులస్తులు ముందు వరుస లో ఉండి రాష్ట్రాన్ని పరి పాలిం చాల్సి ఉండగా, కానీ కాంగ్రెస్, బిఆర్ఎస్ లో గౌడ్ల కు తగిన గుర్తింపు లేదని అన్నారు. కావు న బిజెపికి ఒక్క ఛాన్స్ ని ఇ వ్వాలని పిలుపునిచ్చారు.

# బాల్య వివాహాల వల్ల తీవ్ర పరి ణామాలు

**శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 6 (ప్రజా జ్యోతి):** బాల్య వివాహాల కారణంగా తీవ్ర పరిణామాలు ఎదురవు తాయని, ఆరోగ్యం, విద్య, సా మాజికపరంగా నష్టపోయే ప్ర మాదం ఉందని శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా అన్నారు. బాల్య వివాహ రహిత తెలంగాణ కా ర్యక్రమంలో భాగంగా గురువా రం ఏర్పాటు చేసిన అవగాహ న సదస్సులో ఆమె పాల్గొన్నా రు. మహిళా, శిశు సంక్షేమ, వి కలాంగుల వయో వృద్ధుల సం క్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహం చట్టం, బాల్య వివా హం వల్ల కలిగే నష్టాలు, అత్య వసర టోల్-ఫ్రీ నంబర్ల గురించి అవగాహన స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహనా కార్యక్రమాన్ని ఏ ర్పాటు చేశారు. అనంతరం ష్యూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో చే పడుతున్న కార్యక్రమాలకు సం బంధించిన వాల్ పోస్టర్లను ఆ విష్కరించారు. పోస్టర్లను స్కూ ల్ గోడలపై అతికించారు. ఈ మేరకు శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా మాట్లాడుతూ బాల్య వి వాహాలను నియంత్రించడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా




మెల గాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 1098, 181, 100 నంబర్లకు తక్షణ సమాచారం అందించాలన్నారు. పాఠశాల లో డ్రాప్ అవుట్ అయిన వి ద్యార్థుల తల్లిదండ్రుల తో సమ న్వయం చేసుకుంటూ వారి వి ద్యను కొనసాగించేలా సహ యం చేయాలన్నారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా సంక్షేమ అధి కారి మిల్కా, పాఠశాల హెడ్మా స్టర్ సాజీల బేగం, డిస్ట్రిక్ట్ మి షన్ కో-ఆర్డినేటర్ యశోద, డి సిపిఓ రాజేంద్ర ప్రసాద్, సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ లావణ్య, చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ సతీష్, ష్యూర్ ఎన్ జి ఓ కో ఆర్డినేటర్ వినోద్, సిబ్బంది సౌజన్య తది తరులు పాల్గొన్నారు.

# ఘణంగా భేటీ బచావో, భేటీ ప డావో

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 6 (ప్రజా జ్యోతి):** బాల్య వివాహ రహిత తెలంగా ణ సాధనలో భాగంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ, విక లాంగుల, వయోవృద్ధుల సంక్షే మ శాఖ ఆధ్వర్యంలో నెలరో జులపాటు (నవంబర్ 1 నుంచి డిసెంబర్ 1 వరకు) ప్రత్యేక అ వగాహన కార్యక్రమాలు జిల్లా లో ప్రారంభమయ్యాయి. బేటి బచావో%-%బేటి పాడావో కార్య క్రమం భాగంగా గురువారం స్థానిక భుక్తాపూర్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శిక్ష ణ కలెక్టర్ సలోని చాబ్రా మాట్లా డుతూ, బాల్య వివాహాల ని ర్మూలనకు కఠిన చర్యలు తీసు కోవాల్సిన అవసరం ఉందన్నా రు. చిన్నారి యొక్క శారీరక, మానసిక ఎదుగుదలకు బాల్య వివాహం పెద్ద అడ్డంకిగా మా రుతుందని, తక్కువ వయసు లో వివాహం వల్ల విద్యా అవ కాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని, విద్యార్థులకు వివరిం చారు. బాల్య వివాహం చట్ట రీత్యా నేరమని, దీన్ని అరికట్ట దం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు, గ్రామస్థాయి కమిటీలు బా ల్య వివాహాల నివారణలో కీల కపాత్ర పోషించాలని సూచిం చారు. ముఖ్యంగా పాఠశాలలు తమ పరిధిలోని డ్రాప్అవుట్ విద్యార్థులను గుర్తించి, తల్లి దం డ్రులతో మాట్లాడి తిరిగి విద్యలోకి తీసుకురావడం అ త్యంత అవసరమని తెలి పా రు. ఏదైనా బాల్య వివాహం




సమాచారం తెలిసిన వెంటనే బాలల రక్షణ కోసం 1098, మ హిళల భద్రత కోసం 181, అ త్యవసర పరిస్థితుల్లో 100 నం బర్లను సంప్రదించాలని సూ చించారు. విద్యార్థులు చదువు లో రాణించి, ఇతరులకు ఆద ర్శంగా నిలవాలని ఆమె ఆకాం క్షించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలో అ వగాహన కల్పించే బాధ్యత కూ డా విద్యార్థుల దే అని ప్రోత్స హించారు. అనంతరం అధి కారులు, విద్యార్థులతో కలిసి ఆమె బాల్య వివాహ రహిత తెలంగాణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ప్రధానోపా ధ్యాయులు సాజీల బేగం, అధి కారులు యశోద, రాజేంద్ర ప్ర సాద్, సఖి కేంద్రం అడ్మినిస్ట్రేట ర్ లావణ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకి శాపంగా మారిన సీసీఐ

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 6 (ప్రజా జ్యోతి):** కంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉ న్న సిసిఐ రైతులకు మేలు చే యాల్సింది పోయి సిసిఐ ఒక శాపంగా మారిందని ప్రభుత్వం విధించిన నిబంధనలు తక్షణ మే సడలింపు ఇవ్వాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షు దు సంగెపు బొర్రన్న డిమాండ్ చేశారు.గురువారంఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ కి రైతులు తీసుకొచ్చిన పత్తి రైతులతో మాట్లాడుతూ రైతులు ఆవేదనను అర్థం చేసు కోకుండా సీసీఐ పెట్టిన నిబంధ నలు రైతుల ను తీవ్ర మనోవేద నకు గురి అవుతున్నాయని, స్లాట్ బుకింగ్, ఒక ఎకరాకి 7 క్వింటాల్ వరకే కొనుగోలు చే స్తామని అనడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతు న్నారని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్ర న్న వాపోయారు. కేంద్ర ప్రభు త్వము పరిధిలోనున్న సీసీఐ కొనుగోలు చేయాలనే నిబంధ నతో రైతులకి అతి తీవ్రంగా నష్టం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న సీసీ ఐ నిబంధన సడలింపు లేకపో వడంతో ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలోగత నెల 27-10-25 నుండి 04-11-25 వరకు సీసీ ఐ కొనుగోలు చేసిందని,రైతుల సంఖ్య 412 మంది నుండి కేవ లం 7961.40 క్వింటాళ్ళు కొ నుగోలు చేస్తే, అదే ప్రయివేట్ వ్యాపారస్తులు 839 మంది నుండి 14937.83 క్వింటాళ్ళు కొనుగోలు చేసింది అంటే సీసీ ఐ నిబంధనలు ఉండడం ద్వా రానే అని, గత్యంతరం లేక ప్ర యివేట్ వ్యాపారస్తులకు అ మ్ముకోవలసిన దుస్థితి ఏర్ప డిందని ఆయన అన్నారు.





# వ్యవసాయ శాఖ డైరెక్టర్ ను కలిసిన ముధోల్ ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 6 (ప్రజా జ్యోతి):** వ్యవసాయ శాఖ డైరెక్టర్ కమీ షనర్ డాక్టర్ బి. గోపిని ముధో ల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ హైదరాబాద్ లోని కమి షనరేట్ కార్యాలయంలో గురు వారం కలిశారు. రబీ సీజన్ లో రైతాంగానికి యూరియా కొరత రాకుండా చూడాలని కోరారు. నియోజకవర్గంలో ఖాళీగా ఉ న్న మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారుల పోస్టులను నియ మించాలన్నారు. తమ పంట ను అమ్ముకోవడానికి కౌలు రై తులు ఇబ్బందులు పడుతు న్నారని, వారికి వ్యవసాయ శా ఖ ద్వారా ధ్రువీకరణ పత్రాలు అందజేసి కౌలు రైతుల పేరిట పంట కోనేలా చర్యలు చేపట్టా లన్నారు. భారీ వర్షాలతో ని యోజకవర్గంలో అపార పంట నష్టంజరిగిందన్నారు.ప్రభుత్వం ద్వారా ఆదు కునేందుకు చ ర్య లు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే వెంట సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఉన్నారు.

# దివంగత తన్నీరు సత్యనారా యణ దశ దిన కర్మకు హాజరైన కుస్రం నీలాదేవి

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 6, (ప్రజా జ్యోతి):**మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి దివంగత సత్యనారాయ ణ దశదిన కర్మకు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ స భ్యురాలు కుస్రం నీలాదేవి హా జరయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు ల ర్పించారు. ఈ కార్యక్ర మం లో



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీ లాదేవి తో పాటు సర్పేసోంబా యి, నారాయణ, పెందుర్ లక్ష్మ ణ్ రావు తదితరులు పాల్గొ న్నారు.

# అడెల్లి లో మహా పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మండల నాయకులు

**లక్ష్మణ చాంద, నవంబర్ 6 (ప్రజా జ్యోతి)** అడెల్లి లో నూతనంగా నిర్మించిన ఆలయం లోని శ్రీ మహా పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి గురువారం రోజున లక్ష్మణ చాంద మండల నాయకులు హాజరై



అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో అడెల్లి పోచమ్మ తల్లి సన్నిధిలో నిర్వహించిన అన్నదానంలో పాల్గొని అమ్మవారి తీర్థ నైవేద్యాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓడ్నాల రాజేశ్వర్, ఏఎంసి వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, మండల నాయకులు మాజీ ఎంపీపీ కొండ్ర నరేష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొజ్జ అశోక్, శేఖర్, బుర్క ముత్యం, మల్లేష్, పోశెట్టి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తలు హాజరై అమ్మవారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి




**మంచిర్యాల ,6,నవంబర్ (ప్రజాజ్యోతి ):** సింగరేణి లో రోజుకు బొగ్గు ఉత్పత్తి 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలని, 13.75 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ కోరారు . గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సంస్థ డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల జనరల్ మేనేజర్లతో పాటు అన్ని ఏరియాల్లోని జనరల్ మేనేజర్లతో విడివిడిగా సమావేశమై ఏరియాల వారీగా ఉత్పత్తి, రవాణా వంటి అంశాలను సమీక్షించారు. ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల తొలి అర్ధ సంవత్సరంలో అన్ని విభాగాల్లో కొంచెం వెనకబడి ఉన్నామని, ఇప్పుడు వర్షాలు పూర్తిగా తగ్గిపోయినందున ఉత్పత్తిని గణనీయంగా పెంచి లోటును భర్తీ చేసుకొని లక్ష్యాలు సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవంబర్ నెలలో సాధించాల్సిన 72 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యానికి గాను రోజుకు రెండు లక్షల నలభై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించాలని, అలాగే రోజుకు కనీసం 13 లక్షల 75 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాల్సి ఉంటుందని ఆదేశించారు. రక్షణ తో కూడిన ఉత్పత్తి కోసం అందరూ సమష్టిగా పనిచేయాలన్నారు . సింగరేణి సంస్థ వివిధ వ్యాపార విస్తరణ చర్యలు తీసుకున్నప్పటికీ ప్రధాన వ్యాపారం బొగ్గు ఉత్పత్తి కనుక దీని మీద అందరూ శ్రద్ధ పెట్టాలని, మైనింగ్ తో పాటు పర్సనల్, రక్షణ, తదితర అధికారులు కూడా ఒక్క ఫైల్ కూడా పెండింగ్ లో లేకుండా అన్ని పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తుండాలన్నారు. నిబంధనల ప్రకారం ఏ ఏ అధికారికి లేదా ఉద్యోగికి ఏ అవకాశాలు రావాలో అవి వారు పొందే విధంగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని, ఈ విషయాల్లో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. సింగరేణి సంస్థను సంపూర్ణంగా ప్రమాదరహిత కంపెనీ గా రూపుదిద్దాలని నిర్ణయించుకున్నామని, కానీ గత ఏడాది దురదృష్టవశాత్తు మూడు మరణాలు సంభవించాయని, ఈ ఏడాది ఒక్క మరణం కూడా జరగకుండా ప్రమాదాలను నివారించడానికి అందరు అధికారులు కృషి చేయాలని, ముఖ్యంగా భూగర్భ గనుల్లో తనిఖీలు పెంచాలని సూచించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయన సమీక్ష నిర్వహించారు. కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ గనికి సంబంధించి అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో వచ్చే మార్చి కల్లా కనీసం ఆరు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని, అలాగే మిగిలిన కొత్త గనులకు ఇంకా సాధించవలసి ఉన్న అవసరంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ ఏడాది మొత్తం నాలుగు గనులు ప్రారంభించుకోవాలన్నారు. ఇప్పటివరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాత్రమే ఏరియాల జనరల్ మేనేజర్లతో నెలవారి సమీక్ష కార్యాక్రమాలను నిర్వహించిన చైర్మన్ ఈసారి ప్రత్యక్షంగా అన్ని ఏరియాల జీఎంలను సమావేశానికి రప్పించి సంబంధిత డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల జీఎంల సమక్షంలో సుదీర్ఘంగా, కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాల అవసరాలకు సంబంధించిన కొన్ని నిర్ణయాలు అప్పటికప్పుడే తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, ఎం. తిరుమల రావు, ఈడి కోల్ మూమెంట్ బి. వెంకన్న, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ పరిగేన్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్ టి. శ్రీనివాస్ ఇంకా వివిధ కార్పోరేట్ విభాగాల జనరల్ మేనేజర్లుప్రత్యక్షంగానూ అలాగే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# పిడీ కేసులో ముగ్గురు నింది తుల అరెస్ట్

**రెండవ పట్టణ సీఐ కే నాగరా జు**



**ఆదిలాబాద్ టౌన్, నవంబర్ 6 (ప్రజా జ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని బెజ్జూర్ మండలం మొగవెల్లి గ్రామానికి చెందిన టొర్రెమ్ గణేష్ 2 న సుమారు రాత్రి 8 గంటలకు అతని మేన అల్లుడు దీపక్ తో కలిసి హైద రాబాద్ వెళ్ళేందుకు రైల్వే స్టేష న్ వైపు నడుచుకుంటూ వె ల్తుండగా సమీపంలోని టాకురే హొటల్ వద్ద ముగ్గురు గుర్తు తె లియని వ్యక్తులు వచ్చి మెడపై కత్తి పెట్టి బెదిరించి ఆటోలో ఎ క్కించుకొని తీసకుపోయారు. ఫిర్యాదుదారు నుండి సెల్ ఫో న్, తన ప్యాంట్ ప్యాకెట్లో నగ దు రూ. 2000/-, బలవంతం గా లాక్కోని ఆటో నుండి నెట్టి వేశారు. ఈ ఘటన గురించి ఫి ర్యాదుదారుడు పిటిషన్ ఇవ్వ గా క్రైమ్ నెంబర్ 615 / 2024 యు/ సెక్షన్ 309(4) బిఎన్ ఎ స్ కేసు నమొదు చేసినట్లు రెం డవ పట్టణ సిఐ కె. నాగరాజు తెలిపారు.నేరస్తుల గురించి వె తుకుతుండగా గురువారం ఉ దయం 1 గంలకు నమ్మదగిన సమాచారం మేరకు 2- టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, సిసిఎ స్ ఇన్స్పెక్టర్ చంద్రశేకర్, సి బ్బంధి వెతుకుతుండగా గణేష్ టెంపుల్ అదిలాబాద్ వద్ద ము గ్గురు వ్యక్తులను పట్టుకున్నా రు. వీరి నుండి మూడు సెల్ ఫోన్లు 1000/-, నగదు, బి నం. %ూూూ1 శ% 4984 స్వాధీనం చే సుకున్నారు.అస్లం ఖాస్ బాడ కా మోహల్లా అదిలాబాద్, అ స్లంఖాన్ చిలుకూరీ లక్ష్మినగర్ అదిలాబాద్, అక్బర్ అలీ ఏ షేక్ అక్బర్ కొలిపురా అదిలా బాద్ లను అరేస్ట్ చేసి రిమాం డ్ కు తరలించినట్లు తెలిపా రు.ఈ కార్యక్రమంలో ఆది లా బాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, 2 టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్ర శేకర్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.



## ఇన్చార్జి ఏపీవో గా బాధ్యతలు చేపట్టిన చుంచు పోశెట్టి

**సారంగాపూర్, నవంబర్ 06,ప్రజా జ్యోతి:** సారంగాపూర్ మండల ఇంచార్జ్ ఏపీవో గా సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ చుంచు పోశెట్టి గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఇంతకుముందు ఏపీవోగా లక్ష్మారెడ్డి బైంసా మండలానికి బదిలీపై వెళ్లడంతో అతని స్థానంలో డి ఆర్ డి ఓ ఆదేశాల మేరకు పోశెట్టి కి బాధ్యతలు ఇవ్వడం జరిగింది.తోటి అధికారులు అతనికి శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి కాంతారావు, సూపర్డెంట్ శ్యాంసుందర్, ఈసీ సాగర్, టి ఏ లు, కంప్యూటర్ ఆపరేటర్లు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా అడెల్లి పోచమ్మ విగ్రహా పునః ప్రతిష్టపన వేడుకలు



**సారంగాపూర్, నవంబర్ 06,ప్రజా జ్యోతి:** అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. మండలంలోని సుప్రసిద్ధ అడెల్లి శ్రీ మహా పోచమ్మ విగ్రహ పునః ప్రతిష్టాపన వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం వేదపండితుల మంత్రోత్సవాలతో నిత్యవిధి చండి హోమం, మూలమంత్ర హోమము ప్రతిష్టాంగ హోమాలు, సామూహిక కుంకుమార్చన జరిగాయి.ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు, నిర్మల్ ఏఎంసీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదానం చేపట్టారు.అన్న ప్రసాద వితరణను మార్కెట్ చైర్మన్ ఆది, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లోజి నర్సయ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,వివిధ మండల పార్టీ అధ్యక్షులు,దేవాలయాల చైర్మన్ లు,ధర్మకర్తలు,మాజీ ఏఎంసీ చైర్మన్ లు,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు,మాజీ మునిసిపల్ చైర్మన్ లు,మాజీ కౌన్సిలర్లు,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు ,మాజీ జెడ్పీటీసీ లు ,మాజీ ఎంపీపీ లు ,వీడీసీ సభ్యులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# భూకబ్జా, నకిలీ రికార్డులు, మోసం, కుట్ర కేసులో నలుగురి పై కేసు, ముగ్గురు నిందితులు అరెస్ట్

**నిందితులతో కుమ్మక్కైన రెవెన్యూ అధికారి**

**మావల సీఐ కర్రస్వామి**

**మావల, నవంబర్ 6, (ప్రజా జ్యోతి):** మావల పోలీసులు ఆధ్వర్యం లో భారీ స్థాయి ఆస్తి మోసం, నకిలీ రికార్డులు, కుట్ర కేసును బట్టబయలు చేసి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసు %జతీ.చీశీ%.591/2025 కింద %ఖూజ% సెక్షన్లు 420, 467, 468, 471, 506 రీ/డబ్ల్యు 34 ప్రకారం నమోదు చేశారు. నిం దితులు మునిసిపల్ రికార్డుల ను తారుమారు చేసి లేని స్థ లాన్ని అమ్మినట్లు తేలింది. 2025 నవంబర్ 5న ఉదయం 10.00 గంటలకు జడ్ పీహెచ్ ఎస్ స్కూల్, మన్నూర్‌లో జూ నియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తు న్న ఖోడే శ్రీనివాస్ (55) మావ ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన తెలిపిన దాని ప్రకారం, 2024 జనవరి 23న రెండ్లా శ్రీనాథ్ (ఎ1) అనే వ్యక్తి ఆదిలాబాద్‌లోని కేఆర్‌కే కాల నీలో ఉన్న 625 చదరపు అడు గుల స్థలాన్ని (డోర్ నంబర్ 17-168/%ూ%/1) తాను యజమాని అని చెబుతూ రూ. 4,20,000 లకు విక్రయించాడు. ఆ స్థలాని కి సంబంధించిన మునిసిపల్ అసెస్మెంట్ నంబర్ (10945 16814) కూడా తప్పుడు ప త్రాల ఆధారంగా చూపించా డు. దర్యాప్తులో తెలిసిన ప్ర కా రం, రెండ్లా శ్రీనాథ్ (ఎ1), షేక్ ఫిరోజ్ (ఎ2), సయ్యద్ రేహాన్ హష్మీ ఏ గుడ్డు (ఎ3) ముగ్గు రు కలిసి బాధితుడిని మోసం చేసే కుట్ర పన్నారు. వీరు ఆది లాబాద్ మున్సిపల్ కార్యాల యంలో ఫీల్డ్/రెవెన్యూ ఆఫీస ర్‌గా ఉన్న జాధవ్ కృష్ణ (ఎ4) అనే అధికారితో కుమ్మక్కై రూ.80,000 లంచం ఇచ్చి నకిలీ సెల్ఫ్ అసెస్మెంట్ రికార్డులు, తప్పుడు డోర్ నంబర్ సృష్టించారు. మున్సి పల్ కమిషనర్ 2025 ఆగస్టు 13న సమర్పించిన నివేదికలో ఆ రికార్డులు చట్టబద్ధం కావని, సరైన ధ్రువపత్రాలు లేకుండా నమోదు చేయబడినట్లు ధృవీ కరించారు. విశ్వసనీయ సమా చారం ఆధారంగా మావల పోలీస్ ఇన్‌స్పెక్టర్ నేతృత్వం లోని బృందం నవంబర్ 5న మధ్యాహ్నం 2.30 గంటలకు బాలాజీ నగర్, కేంద్రియ విద్యా లయ సమీపంలో నిందితుల ను అరెస్ట్ చేసింది. అరెస్ట్ చేసినట్లు తెలిపారు. రెండ్లా శ్రీనాథ్ (49 సంవత్సరాలు), వ్యాపారి, శాంతినగర్, ఆది లాబాద్‌ఎ2: షేక్ ఫిరోజ్ (33 సంవత్సరాలు), ప్రైవేట్ ఉ ద్యోగి, కేఆర్‌కే కాలనీ, ఆదిలా బాద్,సయ్యద్ రేహాన్ హష్మీ ఏ గుడ్డు (26 సంవత్సరాలు), ట్రా న్స్‌పోర్ట్ వ్యాపారి, కేఆర్‌కే కా లనీ, ఆదిలాబాద్ వీరి వద్ద నుండి నకిలీ రిజిస్టర్డ్ సేల్ డీడ్ (డాక్యుమెంట్ నంబర్ 3972 /2024) ఇతర పత్రాలను స్వా ధీనం చేసుకున్నారు. విచారణ లో వీరు నేరాన్ని ఒప్పుకుని, రూ.4,00,000 నేరార్జిత మొ త్తాన్ని ఇలా పంచుకున్నట్లు తె లిపారు ఎ1కి రూ.1,50,00 0, %ూ%2కి రూ.1,25,000, %ూ%3కి రూ.1,25,000. ఫిర్యాదు చేసి న బాధితుడిని కేసు ఉపసం హరించుకునేలా బెదిరించిన ట్లు కూడా బయటపడింది. నిం దితులను జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (పిసిఆర్) కో ర్టు, ఆదిలాబాద్ ముందు హాజ రు పరిచారు. 15 రోజుల న్యా య రిమాండ్ కోరుతూ పిటిష న్ దాఖలు చేశారు. నకిలీ రికా ర్డుల మొత్తం గొలుసును కను గొనడం, అసలు పత్రాలు స్వా ధీనం చేసుకోవడం మరియు పరారీలో ఉన్న జాధవ్ కృష్ణ (%ూ%4)ను పట్టుకోవడంపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో నిందితులను పట్టుకుని మోసం బట్టబయలు చేసిన మావల పోలీసుల కృషిని జిల్లా పోలీసు అధికారి అభినందించారు. ఆదిలాబాద్ జిల్లా పోలీసులు భూకబ్జాలు, అవినీతి, నకిలీ రికార్డులు వంటి నేరాలను నిర్మూలించేందుకు కట్టుబడి ఉన్నారని తెలిపారు.

# విద్యార్థులకు గుణాత్మక విద్య ను అందించాలి





**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఇంచార్జ్ యువరాజ్ మర్మాట్**

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 6, ( ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్య సిస్తున్న విద్యార్థులకు గుణా త్మక విద్యను అందించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఇంచార్జ్ యువరాజ్ మర్మాట్ అన్నారు. గురువారం ఆదిలా బాద్ జిల్లా ఉట్నూర్ మండలం లోని ఈ ఎం ఆర్ ఎస్ పాఠ శాలను సందర్శించి రిజిస్టర్లు, తరగతిగదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరా లను పరిశీలించారు. ఈ సం దర్భంగా ప్రాజెక్టు అధికారి మా ట్లాడుతూ విద్యారంగ బలోపే తం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ప్రభు త్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థు లకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు అవసరమైన ఐరన్, సి విటమిన్ టాబ్లెట్లను అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వసతి గృహ పరిసరాలలో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు వంటశాల, స్టోర్ రూమ్, త్రాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అడెల్లి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న భైంసా మార్కెట్ చైర్మన్ శిందే ఆనంద్ రావు పటేల్

**సారంగాపూర్, నవంబర్ 6,ప్రజా జ్యోతి:** మండలంలోని శ్రీ మహా అడెల్లి పోచమ్మ అమ్మవారి సన్నిధిలో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శిందే ఆనంద్ రావు పటేల్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ డైరెక్టర్లు, సారంగాపూర్ కాంగ్రెస్ నాయకులు బొల్లోజీ నర్సయ్య, బొమ్మెడ సత్యం, వంగ భూమారెడ్డి కలిసి అమ్మవారి ఖండువ కప్పి చైర్మన్ శిందే ఆనంద్ రావు పటేల్‌ను సన్మానించారు. మహోత్సవాల విజయవంతమైన నిర్వహణకు స్థానిక భక్తులు, కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# అడెల్లి పోచమ్మ విగ్రహా పునః ప్రతిష్టపన కొరకు విరాళం

**సారంగాపూర్, నవంబర్ 06,ప్రజా జ్యోతి:** మండలంలోని ప్రసిద్ధి గాంచిన అడెల్లి శ్రీ మహా పోచమ్మ ఆలయం విగ్రహ ప్రతిష్టాపన వేడుకలకు నిర్మల్ పట్టణ బుధవార్ పేట్ 4వ.నెంబర్ హనుమాన్ మందిరం కమిటి ఆధ్వర్యంలోరూ.11వేల116/- స్వర్ణ పెట్రోల్ పంపు యజమాని హేమంత్ నాయక్ ..రూ.31 వేల 116 విరాళాన్ని అమ్మవారి ప్రతిష్టాపన కమిటికి అందజేశారు. ఈసందర్భంగా విరాళం దాతలకు కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రంలో మాజీ ఎంపీపీ అట్ల మహిపాల్ రెడ్డి, పాతని భూమేష్, పదిరే లక్ష్మరెడ్డి, దుప్యా తండా మాజీ సర్పంచ్ కైలాస్,పోట్య మాజీ సర్పంచ్ జాదవ్ కైలాస్ ,బుధవార్ పేట్ హనుమాన్ మందిరం కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

